# తొలగిన మబ్బులు

## భమిడి వెంకటేశ్వర్లు



పదకొండు గంటలు దాటినా, రాజేశ్వరి యింకా ఆఫీసుకు రాలేదు. ఆమె కోసం గంట నుంచీ ఎదురు చూస్తున్నాడు సూపర్నెంటు సుందరమూర్తి ఈ మధ్య తరచుగా తను ఎందుకు ఆలస్యంగా వస్తోందో ఆయనకు అంతుపట్టటంలేదు

ప్రతి నెలా మూడవ తేదీ నాటికే ''రెడ్ బుక్'' పై అధికారులకు పంపించాలి కాని ఆరో తారీఖు దాటిబోతున్నా అందులో వివరాలు వ్రాయటం పూర్తికాలేదు. ''రెడ్ బుక్'' ద్వారా సెక్షను పనిగురించి వివరంగా ప్రతినెలా తెలుపబడుతుంది.

సుందరమూర్తి సెక్షనులో ఏనిమిది మంది స్టాఫు వున్నారు. అందులో ఇద్దరు ఎప్పుడూ ఆయన్ని యిబ్బంది పెడుతుంటారు. ఒకడు రామారావు...ఆఫీసుసహకారసొసైటీకి సెక్రటరీ. అటెండెన్సు రిజిష్టరులో సంతకం చేసి, సొసైటీవ్యవహారాల్లో బిజీ అయిపోతాడు.

రెండో వ్యక్తి సుందరం. అతను యూనియన్ ప్రెసిడెంటు... తరచుగా యూనియన్ ఆఫీసులోనో, మిగిలిన ఆఫీసుల్లోని నాయకులతోటి కాలక్షేపం చేస్తుంటాడు.

కాబట్టి సుందరమూర్తి ఆ రెండు సీట్ల పని చూడవలసిందే. అందుకు ఆయన ఆఫీసుకు ఏనిమిదింటికే వచ్చేసి, పని ప్రారంభిస్తాడు గత్యంతరంలేక!

రాజేశ్వరి సిన్సియరుగా పనిచేస్తుంది. కాని యీ మధ్య నాలుగైదు నెలలుగా ఆమెకూడా పనిలో అశ్రద్ధ చూపెడుతూ, సుందరమూర్తిని యిబ్బంది పెట్టటంతో ఆమె సీటు పనికూడా తనే చేయవలసివస్తోంది.

ఇప్పుడు రామారావు, సుందరం సీటుల్లోని పని వివరాలు ''రెడ్ బుక్''లో యిచ్చాడు. కాని రాజేశ్వరి సీటుపని ఎలా వివరించాలో అర్థం కావటంలేదు. ఆ సీటుకు చెందిన ఓ ముఖ్యమైన కేసును పరిష్కరించబడినట్లుగా

ప్రతి బుధవారం
ఆంధ్రపత్రిక దినపత్రికలో
"వి ప ణి వీ ధి"
ప్రకటనల కాలమ్‌లో మీ వ్యాపార ప్రకటనలివ్వండి. కాలమ్ సెం.మీ. రు. 7 మాత్రమే.
వివరాలకు :
అడ్వర్టయిజుమెంటు మానేజరు,
ఆంధ్రపత్రిక, విజయవాడ–3.

చర్మ రోగం పోకిందా?



ఉపశమనం-కల్గించే లిచెన్‌సా స్కిన్ అయింటు మెంటు నిరపాయకరంగా, శీఘ్ర నివారణ కలిగిస్తుంది.

రుజువు చేయబడిన 6 మందులతోకూడిన నిరపాయకరమగు నాణ్యమైన ములాము అమోఘంగా పనిచేస్తుంది చర్మరోగాలకు, కోతలకు, పుండ్లకు, మరియు మొటిమలకు, వమటకాయలకు పొడుపురుగాయలకు!

చర్మరోగాలు కన్పించి కన్పించడంతోనే నిరపాయకరమైన శీఘ్ర నివారణకు లిచెన్‌సా వెంటనే ఉపయోగించండి.

లిచెన్‌సా
స్కిన్ అయింటు.మెంటు
7560 TG

## తొలగిన మబ్బులు

మూపెట్టాలని ఆయన తాపత్రయం. అయిదు నెలల్నుంచీ 'పెండింగు' అని వ్రాస్తున్నందుకు పై అధికారులు ఆయనకు అక్షింతలు వేస్తుంటే, వాటిని తిరిగి రాజేశ్వరికి బదిలీ చేస్తున్నాడు తను.

ఈ నెలలోకూడా అలాగే మూపెడితే పరిణామం ఎలా వుంటుందో?–అనుకోంటూ వుండగానే రాజేశ్వరి వచ్చింది.

ఆమె అటెండెన్సులో సంతకం చేసి వెళ్లబోతుంటే సుందరమూర్తి పిలిచాడు.

''ఏవమ్మా రాజేశ్వరి ! ఈ నెల్లో అయినా ఆ కేసుని 'రెడ్ బుక్' నుంచి తొలగించవచ్చా ? ఇంకా ఎన్నినెలలు ఆలా పెండింగులో వుంచుతావ్ ? మీకేం, హాయిగా వుంటారు... ఏటొచ్చి వేనేగా అవస్థపడేది ! పోయిన ఆఫీసరు 'అందులో' ఏం మూపెట్టినా, ఫరవా లేకపోయేది... కాని రాబోయే ఆఫీసరు ఏటువంటివాడో ! పైగా హెడింగోవరు రిపోర్టులో రాసి మరీ పోయాడు ఆ పాత ఆఫీసరు... ఆయనకూడా ఎప్పుడో దిగుతాడు... రాగానే యీ విధమైన పదభిప్రాయంతో ఆహ్వానిస్తావా ? ఇంతకీ ఆ కేసు పరిస్థితి ఏమిటి? మరోసారి కేసుని వెతికి, ఏదో ''ఇంటెరిమ్ రిప్లయ్'' యిస్తే, యీ నెలకు గండం గడుస్తుంది... బతికి బాగుంటే మళ్ళీ నెల చూడమ్మ !''

ఆయన మాటల్లో మందలింపు, అభ్యర్థన, సలహా గోచరించాయి రాజేశ్వరికి.

* * *

ఏనిమిది నెలల క్రితం ఓ ఉద్యోగి రిటైరయ్యాడు. అతనికి ప్రావిడెంటు ఫండు ఖాతాలో వున్న సొమ్ము కొంతవరకే చెల్లించడమైంది. ఇంకా కొంతసొమ్ము మిగిలింది.

ఆ కేసు రాజేశ్వరి పరిష్కరించింది.

దానితోపాటే పూర్తిసొమ్ము చెల్లించేందుకు కావలసిన వివరాలు, ఆ ఉద్యోగి ఖాతాలో లేవు. కాబట్టి 'రిస్కు' తీసుకోటం యిష్టంలేక రాజేశ్వరి కొంతవరకే కేసుని పరిష్కరించి, సొమ్ము చెల్లించే ఏర్పాటు చేసింది.

కాని ఏవరైనా తనకు రావలసిన సొమ్ము గురించి ఎన్నాళ్ళని ఎదురు చూస్తాడు ? అందులో రిటైరయ్యాక ! ఆ వివరాల కోసం రాజేశ్వరి ఆ ఉద్యోగి పని చేసే ఆఫీసుకు మూడు నాలుగు ఉత్తరాలు రాసింది. కాని అవతలి ఉద్యోగులు ఆ లెటర్లని దిండుగా వుపయోగించుకొని నిద్రపోతున్నారు.

రిటైరైన తోటి ఉద్యోగిపై జాలి, సానుభూతి ఎందుకుంటుంది ? ఒడ్డున పడ్డ చేప బతుకే అది !

ఫలితంగా ఆ ఉద్యోగి ఫైలు ''రెడ్‌బుక్'' లోకి ఎక్కింది. నాలుగునెలల్నుంచీ ''రిపీట్'' అవుతోంటే సుందరమూర్తికి రక్తప్రసరణ ఎక్కువయ్యేది

కాని ఇప్పుడా ఫైలు కనబడటం లేదు. రాజేశ్వరి అన్నిచోట్లా వెతికింది కాని ఏం లాభం ? సుందరమూర్తి అన్ని సెక్షన్లకి ''సెర్చ్ నోట్'' పంపించాడు. ప్రయోజనం లేక పోయింది.

ఆ ఫైలుకు ఏడు నెలలు నిండాయి.

ఈ ఏడు నెలల కాలంలోను, ఆ ఉద్యోగి ఆఫీసుకు విశాఖపట్నంనుంచి హైదరాబాదు మూడు సార్లు వచ్చాడు నాలుగు సార్లు అధికార్లకు ఉత్తరాలు రాసేడు. రెండుసార్లు టెలిగ్రాములు ఇచ్చాడు.

అన్నింటికీ సుందరమూర్తి ఉచితంగా బదులు యిస్తూ వచ్చాడు. ఆ ఉద్యోగికి ఓర్పు నశించింది. 'టెన్షన్' పెరిగింది. ఒళ్ళుమండింది. తన కేసుని చూసే ఉద్యోగులనందరిని కాల్చి పారేయాలన్నంత కోపం కలిగింది

కాని అతను పేదవాడు. పేదవాని కోపం ఎలా వుంటుంది. మంచి రోజులకోసం ఎదురు చూస్తున్నాడు.

ఇరవై రోజుల క్రితం ఆ ఉద్యోగి ఈ వ్యవహారం అంతా సమీక్షిస్తూ ఉన్నతాధికార్లకు, ప్రధానికి, రాష్ట్రపతికి, ఉద్యోగ సంఘ ప్రతినిధులకు పేరుమీద ఉత్తరాలు రాసేసాడు– అందులో తన ఉత్తరాలు, టెలిగ్రాములు, వ్యక్తిగత విచారణల గురించి ఉదహరించాడు. పదిహేనురోజుల్లో తనకు రావలసిన సొమ్ము చెల్లించకపోతే కోర్టుద్వారా తేల్చుకోవల్సి వస్తుందని బెదిరించాడు.

తనపై అధికార్లనుంచి ఆ ఉత్తరాలు తన సెక్షన్కు చేరగానే సుందరమూర్తికి గుండె ఆగినంత పని అయింది. అప్పుడుగాని ఫైలు పోయిందన్న విషయం బయట పడ లేదు.

ఒకరోజు రాజేశ్వరి, సుందరమూర్తి

సెక్షనులో అంతా వెతికారు... ఫైలు యింకా వెలుగు చూడలేదు.

* * *

సీటులో కూర్చోగానే రాజేశ్వరి ఫైలు గురించి ఓ గంటసేపు వెతికింది ఆమె చీర వలిగిపోయింది... వంటికి పట్టిన చెమట జాకెట్‌ని, బ్రాని బహిర్గతం చేసాయి. అందమైన ముఖం పాలిపోయింది. జుట్టంతా చెదిరిపోయింది.

సుందరమూర్తి ఆమెను చూసి జాలి పడ్డాడు. ఆయన వెంటనే పాత లెటరుకు రిమైండరు వేసి, ఆ నెలకు ఫైలు మీద చర్య తీసుకున్నట్లుగా "రెడ్ బుక్"లో వేర్కొన్నాడు.

రాజేశ్వరి తృప్తిగా నిట్టూర్చి, ముఖం కడుక్కోనేందుకు బాత్‌రూమ్ వైపు నడిచింది.

* * *

మర్నాడు—

## తొలగిన మబ్బులు

కొత్త ఆఫీసరు శివకుమార్ ఛార్జి తీసుకున్నాడు. సుందరమూర్తి ఆఫీసరుని సెక్షను స్టాఫుకు పరిచయం చేశాడు.

"ఈ సీటులో ఎవరు?" అడిగాడు శివకుమార్.

"రాజేశ్వరి అని ... వారంరోజులు సెలవు పెట్టి ఉదయమే ఊరుకెళ్ళింది..." చెప్పాడు సూపర్నెంటు.

హెండింగోవరు రిపోర్టు పరిశీలిస్తుండగా 'ఫైలు' విషయం సుందరమూర్తితో చర్చించాడు శివకుమార్

రాజేశ్వరి సెలవునుంచి తిరిగి వచ్చింది.

"నువ్వు ఊరుకెళ్ళిన రోజునే కొత్త ఆఫీసరు చేరాడు. అందరి పరిచయాలు అయ్యాయి... నువ్వుకూడా వెళ్ళి కనబడిరా!" చెప్పాడు సుందరమూర్తి.

ఆఫీసరు రూములోకి ప్రవేశించి "గుడ్ మార్నింగ్‌సర్!" అంది రాజేశ్వరి

ఫైలు చూస్తున్న శివకుమార్ ఆమెను చూడకుండానే "కూర్చోండి" అన్నాడు. ఫైలు కట్టేసి తలెత్తి చూసాడతను.

చూపులు, ప్రతిచూపులు అవుతుంటే ఇద్దరూ నిశ్చేష్టులయ్యారు ...

"బాగున్నారా, రాజేశ్వరిగారూ!" ప్రశ్నించాడు.

"మీరు నన్నెక్కడైనా చూసారా? నాతో పరిచయముందా?" కలవరపడుతూనే ఎదురు ప్రశ్నలేసింది రాజేశ్వరి.

శివకుమార్‌కి ఆ ప్రశ్నలు అర్థంకాలేదు.

"... ఐ మీన్ ... స్టాఫ్ మెంబరుగానే ఆ ప్రశ్న వేసాను." అన్నాడు, మరేం బదులివ్వాలో తెలియక

"అయితే ఫరవాలేదులెండి ... ఆ దేవుడి దయవల్ల యిలా వున్నాను .... మీరు వచ్చిన రోజున నేను లేకపోవటంతో, మా సూపర్నెంటు మిమ్మల్ని కలవమని చెప్పారు..." ముక్తసరిగా సమాధానం యిచ్చి, కుర్చీలోంచి లేవబోయిందామె.

"... అప్పుడే వెళిపోతున్నారా?" శివకుమార్ అన్నాగాని, రాజేశ్వరి నిలవలేదు.

ఆమె సెక్షనుకు తిరిగి రాగానే, చెమ్మగిల్లిన కళ్ళు చూసి - పోయిన ఫైలు గురించి ఆఫీసరు మందలించి వుంటాడని సుందరమూర్తి అనుకొన్నాడు

శివకుమార్ రూమునుంచి బయటకు వెడుతూ రాజేశ్వరివైపు చూసాడు. ఆమె కూడా అతన్ని చూసింది.

"సార్. అయ్యగారు పిలుస్తున్నారు" చెప్పాడు ప్యూను.

"రాజేశ్వరి మీ సెక్షన్లో ఎన్నాళ్ళ నుంచి పని చేస్తోంది?" సుందరమూర్తిని అడిగాడు శివకుమార్.

"నాలుగేళ్ళ నుంచి..." చెప్పాడు.

"ఆమెకు వివాహం అయిందా?" మళ్ళీ ప్రశ్నించాడు.

సుందరమూర్తి కొంచెం తటపటాయించాడు ఆఫీసరు రెండో ప్రశ్నకు సమాధానం ఎలా చెప్పాలో ఆలోచిస్తున్నాడాయన.

"...అదంతా ఓ పెద్ద కథ లెండి..."

"నేను తెలుసుకోవచ్చా?"

( 65 వ పేజీ చూడండి )

## సందేశం

ఇంటి ముందటి రంగవల్లులంటున్నాయి
'మీ జీవితాలలోను వీటిని తీర్చిదిద్దుకొండని'
అరవిరిసిన ముద్దబంతులు ముచ్చట చెబుతున్నాయి
'స్నేహ సౌహార్ద్రాలను మీలో విచ్చుకోనివ్వండని'
ముద్దుగుమ్మలా గుమ్మాల్లోని గొబ్బెమ్మలంటున్నాయి
'హీనంగా దేనినీ చూడకండి
ఎప్పుడైనా దానవసరం మీకొచ్చునని'
డూడూ బసవన్న మరి ఏమంటున్నాడో
'నాలా మీరు ప్రతిమాటకు
అనాలోచితంగా తలలూపవద్దని'
సాతాని జియ్యరు ఏమంటున్నాడో!
'సాటి మనిషికి సాయమందించి
మానవ జన్మను సార్థక పరచుకోండని'
నిర్మల నీలాకాశం ఏం నిర్వచిస్తున్నదో
'పసిపాపల హృదయాలకు మాత్రమే
ఓటివ్వకపోయినా నేను ప్రతినిధినని'
పిండారబోసిన పండువెన్నెల ఏమంటున్నదో
'ఆనందాన్ని అందరికీ అందించి
సంతృప్తితో సదా సహకరించమని!'

— సూరజ్ ప్రసాద్

ఇద్దరిలోను ఆరాటం... తహతహ...

''ఇప్పుడు ప్రారంభిస్తే ఎప్పుడు ముగుస్తుందో ? సాయంత్రం ఆఫీసు అయాక చెప్తాను.. ఇంతకీ మీరెందుకు ఆమె గురించి తెలుసుకోగోరుతున్నారో నేను తెలుసుకోవచ్చా ?'' సందేహ నివృత్తికోసం అన్నాడు సుందరమూర్తి.

శివకుమార్ మౌనంగా, చిరునవ్వు నవ్వాడు.

రాజేశ్వరి ఆలోచిస్తోంది... ''తన గురించి ఆయన ద్వారా తెలుసుకోవాలను కొంటున్నాడన్నమాట అతను...'' అనుకొంది.

* * *

సాయంత్రం అయిదున్నరయింది. సుందరమూర్తి, శివకుమార్ హోటల్ అశోక్‌లో ప్రవేశించారు.

ఆఫీసరు హోదాలో కాకుండా, వ్యక్తిగత హోదాలోనే అతను సుందరమూర్తిని హోటలుకు ఆహ్వానించాడు.

కాఫీ, కార్యక్రమం ముగిసింది.

సుందరమూర్తి చెప్పటం ప్రారభించాడు.

రాజేశ్వరి తండ్రి సుదర్శన శర్మ రిటైర్డు స్కూలు టీచరు... ఆయనకి ఒక్కడే కొడుకు... నలుగురు కూతుళ్ళు... పెద్ద కూతురికి, కొడుక్కి వివాహాలు అయ్యాయి.. రెండో కూతురు ఉద్యోగం చేస్తోంది... ఆరు నెలల క్రిందటే పెళ్ళికూడా అయింది. కారణం ఏమిటో మరి ఆమె భర్త యింతవరకూ కాపురం పెట్టలేదు... భార్యా భర్తల మధ్య పన్నెండు వందల మైళ్ళ దూరం... ఆ దూరానికి కారణం, లోకులు రకరకాలుగా చెప్తారు...

పోతే రాజేశ్వరి ... మూడవది. నాలుగో అమ్మాయి ఇంటర్ చదువుతోంది...

శర్మగారు పాతకాలపు మనిషి... చాదస్తుడు... కాలాన్ని బట్టి మార్చుకునే స్వభావం ఆయనలో లేదు. అక్కడే భార్యాభర్తలకు యుద్ధం! కారణంగా రాజేశ్వరికి, ఆమె చెల్లెలుకు వివాహాలు సమస్య అయి కూర్చుంది.

రాజేశ్వరి అక్కకు ఉద్యోగం మానేసి, భర్తతో కాపురానికెళ్ళాలని వుంటుంది... భర్త ఆమె ఉద్యోగం మానరాదంటాడు... పైగా సంసారం చేయకపోతే ఏం? పెళ్ళయిందిగా అంటాడు... ఏమిటో, అదోరకం మనిషి...

# తొలగిన మబ్బులు

(14 వ పేజీ తరువాయి)

లోకులు వూరుకోరుగా ?

కొడుకు పెళ్ళి అవగానే, భార్య పమిట నీడన నిద్రిస్తున్నాడు... అతనికి ఇంటి వ్యవహారాలు పట్టవు... శర్మకు రెండో కూతురు కాపురం పెద్ద సమస్య అయితే, రాజేశ్వరికి కలిగిన 'మచ్చ' మరొకటి.

సుందరమూర్తి కొంచెం ఆగాడు.

''ఆగిపోయారేం ? ఏం జరిగింది ఆ తర్వాత !'' కుతూహలంగా అడిగాడు శివకుమార్.

రాజేశ్వరికి కొన్ని పెళ్ళిసంబంధాలొచ్చాయి. కాని ఏదీ కార్యరూపం దాల్చలేదు. అందుకు కారణం...

వాళ్ళూరి ప్రెసిడెంటు కొడుకు సుబ్బారావుకి రాజేశ్వరిపై కోరిక! ఆమె అందానికి పిచ్చెక్కిపోయాడు... ఓ రోజు ఆమెను దారి కాచి బలాత్కారం చేయబోయాడు...

ఇద్దరిమధ్య పెనుగులాట . సంఘర్షణ... ఎవరో కూలీలు అడ్డుపడి ఆమెను యింటి దగ్గర దిగబెట్టారు...

కోరిక చావని సుబ్బారావు వూళ్ళో ఆమె శీలం గురించి వదంతులు సృష్టించాడు... ప్రజలు నమ్మక చస్తారా!

అన్నీ సవ్యంగా వుంటేనే ఆడ పెళ్ళిళ్ళు అంతంత మాత్రం! అందులో ఓ 'మచ్చ' అనేసరికి ఇంతే సంగతులు...

రాజేశ్వరి యీ సమాజానికి, మనుషులకి ఎదురు తిరిగి తన భవిష్యత్తు నిర్ణయించుకోవాలనుకొంది. అంతే, తన క్లాస్‌మేట్‌ని దేవుడి సమక్షంలో పెళ్ళాడింది ఆమె... ఇద్దరి కులాలు ఒకటే అయినా, గోత్రాలు, శాఖల్లో పట్టింపులొచ్చాయి తల్లి తండ్రులకు.

ఇద్దరూ గోత్రం, శాఖల పట్టింపులతో తల్లిదండ్రులను కాదని, స్వేచ్ఛా ప్రపంచంలోకి అడుగు పెట్టారు...


ఈ వివాహం సుదర్శనశర్మని క్రుంగదీసింది.

రాజేశ్వరి భర్తతో ఢిల్లీ వెళ్ళిపోయింది...

సుబ్బారావు అన్నగారు ఢిల్లీలో ఉద్యోగం చేస్తుంటే, ఆ నగరాన్ని చూసేందుకు వెళ్ళి యాధృచ్ఛికంగా ఒకరోజు రాజేశ్వరిని, ఆమె భర్తని చూసాడతను...

సుబ్బారావుకు అతనితో హైస్కూలు చదువువరకు పరిచయం వుండటంతో, రాజేశ్వరి ఇంటికి తరచు స్నేహ ధర్మంగా రాకపోకలు సాగించాడు...

కోరిక పుట్టనే కూడదు... పుట్టిన తరువాత ఎలాగైనా తీర్చుకోవాలని మగాడు



ఉచితంగానే TEST PAPERS
For only Guide Cost Now Available
namaste books PRESENTS
Sai Made easy Series
GUIDE-CUM-TEST PAPERS(ENGLISH MEDIUM)
1982-83 Editions

PHYSICS R.Chalapathi Rao's First Year 14.00. 2nd. Year 14.00
CHEMISTRY First Year 10.00. 2nd. Year
BOTANY Dr. T. S. Rama Rao's First Year 14-00. 2nd. Year 12.00
ZOOLOGY T.V. Siva Sastry's First Year 14-00. 2nd. Year 14-00
CIVICS M.V.L. Narasimha Rao's First Year 9.00 2nd. Year
ECONOMICS Dr. T. Divakara Rao's

namaste books
SARVODAYA PUBLISHERS
VIJAYAWADA-520002 Phone 74645

### గ మ ని క

వ్యక్తుల పేర మీ రచనలు పంపితే వాటి పరిశీలనలో ఆలస్యం జరిగే ప్రమాదాలెక్కువ కనుక మీ రచనలన్నీ కూడా శీర్షిక పేరు కవరు పైన లేదా కార్డు పైన ఉదహరిస్తూ, సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీనగరం, విజయవాడ–520 003 అన్న చిరునామాకి పంపండి.

సం.



నూతన యవ్వనం పొందండి! సంతానవంతులు కండి. చర్మవ్యాధుల నుండి విముక్తులుకండి. హస్తప్రయోగమువలన కలుగు నరముల బలహీనత, శీఘ్రస్కలనము, అంగము చిన్నదగుట, అవసరకాలమందు అసంతృప్తి, సంతానము లేకపోవుట, సమస్త చర్మవ్యాధులకు అద్భుత చికిత్స! పోస్టుద్వారాచికిత్సకలదు.

"క్యాంపులు" :— ప్రతి ఆదివారం "భీమవరం" షణ్ముఖ లాడ్జిలో ఉదయం 9గం. నుండి సాయంత్రం 6—30గం.వరకు. ప్రతినెల 1 మరియు 16 తేదీలలో "రాజమండి" హోటల్ అప్సరలో మధ్యాహ్నం 12 గం. నుండి రాత్రి 9 గం. వరకు.

డా॥ డి. మార్కండేయులు, ఆయుర్వేదభిషక్,
సెక్స్ & స్కిన్ స్పెషలిస్ట్, పార్కురోడ్, గు డి వా డ-521301. ఫోన్స్: 522 & 540.




## తొలగిన మబ్బులు

తాప తయ పడ్డాడు... అతని కోరిక తీరేలా కనబడటం లేదు...

తన ప్రచారం బహుశ అతని చెవిన పడ లేదేమో? తనే ఉదహరిస్తే!

ఆ భార్యా భర్తలమధ్య అనుమానాలకు దారి ఏర్పడింది... అగ్నికి ఆజ్యం తోడయింది.. కొండంతలుగా వింటున్న విషయాలు యిద్దరి మధ్యా దూరాన్ని పెంచసాగాయి.

ఎనిమిది నెలల దాంపత్య జీవనానికి గ్రహణం పట్టింది... రాజేశ్వరిని పుటింట్లో దిగవిడిచాడు భర్త...

భర్త విడిచి పెట్టిన ఆడదానికి ఈ సమాజం ఎంతటి గౌరవం,రక్షణ యిస్తుందో అందరికీ తెలిసిందే!

సుందరమూర్తి వాచీకేసి చూసాడు.

"మీ కేమయినా పనివుందా?" అడిగాడు శివకుమార్ లేదన్నట్లు తలూపాడు ఆయన.

"నాలుగేళ్ళ క్రితం రాజేశ్వరికి ఉద్యోగం చూపెట్టాడు దేవుడు. ఆ విధంగా ఆమె జీవితానికి ఓ దారి ఏర్పడింది... చాలా మంచి అమ్మాయి... ఎవరితోటీ మాట్లాడదు... ఎవరైనా కల్పించుకొని మాట్లాడినా, ఏదో విధంగా వారిని తొలగించుకొనేందుకు ప్రయత్నిస్తుంది..."

"అటువంటి మంచి అమ్మాయి అయితే స్నేహితుడి మాటలకు విలువనిచ్చి వదిలి పెడతాడంటారా ఆమె భర్త?" ప్రశ్నించాడు శివకుమార్

"అదే నాకూ అర్థం కావటంలేదు.... చదువు, సంస్కారం వున్నవాడు, బాధ్యతగల ఉద్యోగం చేస్తుంటే అలా ఎందుకు చేసాడంటారు?" ఎదుర్ప్రశ్న వేశాడాయన.

"ఇంతకీ ఆమె భర్త జాడ తెలిసిందా, ఎక్కడున్నాడు?"

'ఎక్కడుంటాడు? ఈ విశాలదేశ లో ఓ మగవాడికి చోటే దొరకదా? ఆడదానికయితే రైలుపట్టాలు, ఉరితాళ్ళు, ఎండ్రిన్ సీసాలు, హుస్సేన్ సాగర్లూ ఉన్నాయిగా!" ఆమె భర్త చేసిన పనికి సుందరమూర్తి ఆవేశం ఎక్కువయింది.

"వస్తాను సార్!... ఇంతకీ రాజేశ్వరి గురించి అడగటంలో కారణం చెప్పగలరా?" సుందరమూర్తి అడిగాడు.

"కారణం అంటూ ఏమీలేదు... ఇప్పటికే

ఆ ఫైలుమీద చాలా గ్రంథం నడిచింది కదా! పై వాళ్ళనుంచి ఆ ఉద్యోగి కేసు ఎందుకు పరిష్కరించలేదు అని అడిగారనుకోండి... మనస్థితి కూడా భద్రంగా చూసుకోవాలి కదా! అదృష్టం బాగోపోతే, నా చేతుల మీదుగా అటువంటి మంచి అమ్మాయికి ఎటువంటి హాని అయినా కలిగితే .. అందుకని ముందుగా తెలుసుకుంటే మంచిదన్న అభిప్రాయంతో అడిగాను...'' శివకుమార్ చెప్పాడు.

ఇద్దరూ బయటకి నడిచారు.

*　*　*

మర్నాడు పదకొండు గంటలకు, ఫోను క్రెడిల్ మీదపెట్టి, శివకుమార్ రాజేశ్వరి కోసం కబురు చేసాడు.

''కూర్చోండి... ఆ ఫైలు గురించి తెలుసుకోవాలని పిలిపించాను... ఇంతకీ ఆ ఫైలు ఎలా పోయింది ?''

అతని ఎదురుగా రాజేశ్వరి ఇబ్బందిగా కూర్చుంది.... టూకీగా, ఆ ఫైలు గురించి ఉత్తర ప్రత్యుత్తరాలు, అంతా సూక్ష్మంగా చెప్పింది.

అంతలో ప్యూను రెండు కాఫీలు తెచ్చి ఇద్దరి మధ్యా పెట్టి వెళ్ళిపోయాడు.

అయిదు నిముషాల తరువాత పై అధికారి ప్యూను వచ్చి, ఓ కవరు యిచ్చివెళ్ళిపోయాడు.

శివకుమార్ చదివి ఆందోళన చెందాడు.

రాజేశ్వరి చెప్తుంటే, అతను ఆమెకేసే చూస్తున్నాడు... ఆమె గుండెలు చేసే చప్పుడు అతనికి వినబడుతోంది... ఊపిరికి గుండెలు వేగంగా 'డిస్కో' డాన్సు చేస్తున్నట్లుగా వున్నాయి ..

శివకుమార్ కవర్లోని ఉత్తరం తీసి రాజేశ్వరికి చూపించాడు ... అది పోయిన ఫైలు గురించి, పై అధికారి రాసింది.

అది చదువుతుండగానే, ఆమె స్పృహ కోల్పోయింది. శివకుమార్‌కు అర్థంకాలేదు... అనవసరంగా చూపించానేమో అనుకొన్నాడు. వెంటనే సుందరమూర్తిని పిలిచి, డిస్పెన్సరీ డాక్టరును పిలిపించాడు...

అయిదు నిముషాల్లో డాక్టరు వచ్చి, ఆమెను పరీక్షించి, కంగారు ఏమీ లేదన్నీ; కేవలం షాక్ వల్ల అలా జరిగిందని చెప్పి ఇంజక్షను యిచ్చాడు.

విశ్రాంతి కోసం రాజేశ్వరిని ''లేడీస్ రెస్ట్ రూమ్''కు తరలించారు. ఆఫీసు ఆవరణలోనే ఉద్యోగినుల సౌకర్యార్థం ఆ ఏర్పాటు వుంది.

శివకుమార్ మనసంతా కలవరంగా వుంది .... మనసు పరిపరి విధాల ఆలోచనలతో నిండిపోయింది .... వెధవ ఫైలు ఎంత పని చేసింది ? ఆ ఉద్యోగికి తన జేబులోంచి డబ్బు యిచ్చేసి 'ఊరుకోమని' చెప్తే బాగుంటుందేమో ? — అనుకొన్నాడు, అంతకన్నా మరేదారి కనబడక పోవటంతో.

సుందరమూర్తి మళ్ళీ వచ్చాడు.

''ఆమె ఎక్కడ వుంటోంది? ఈ వూళ్ళో తెలిసిన వాళ్ళుగాని, బంధువులుగాని ఎవరైనా వున్నారా ? సాయంత్రం ఆఫీసు అయేక రెస్టు రూములో వుండేందుకు వీలుపడదేమో, ఏంచేయాలి ?'' అంటూ ప్రశ్నల వర్షం కురిపించాడు కుమార్.

''నేను కూడ అదే ఆలోచిస్తున్నాను.''

''ఓ పని చేయకూడదూ....స్టాఫ్‌కారులో మీ ఇంటికి తీసుకువెళ్ళండి ... రెండురోజులుండి వెడుతుంది'' అన్నాడు శివకుమార్. ఆఫీసరు ధోరణి బోధపడటంలేదు. ఇద్దరి మధ్యా కొన్ని క్షణాల నిశ్శబ్దం.

''మీరే అలా చేస్తే బాగుంటుందేమో!'' బెదురుగా చెప్పాడు సుందరమూర్తి.

శివకుమార్ ఆలోచనలో పడ్డాడు.

అతను తన ఇంటి తాళం యిచ్చి, నర్సు సాయంతో రాజేశ్వరిని తన యింట్లో దిగవిడిచి, సాయంత్రం తను వచ్చేవరకూ వుండమని సుందరమూర్తితో చెప్పాడు.

రాజేశ్వరిని నర్సు సాయంతో సూపర్నెంటు శివకుమార్ ఇంటికి తీసుకువెళ్ళాడు.

సుందరమూర్తి ఈ విచిత్ర పరిస్థితిపై ఆలోచిస్తూనే వున్నాడు.

*　*　*

శివకుమార్ సాయంత్రం ఇంటికెళ్ళాక, సుందరమూర్తి రాజేశ్వరి బాధ్యతను అతనికి అప్పగించి వెళ్ళిపోయాడు.

డాక్టరు ఇచ్చిన ఇంజక్షను వల్ల ఆమె యింకా లేవలేదు ... బహుశా, 'మత్తు' ఇంజక్షను ఇచ్చాడేమో ?


సుందరమూర్తి ఆమెను శివకుమార్ పడుకునే 'యు-ఫోం' మంచం పైనే పడుకోబెట్టాడు— మరో మంచం లేకపోవటంతో !

సీలింగు ఫ్యాను గాలికి పమిట ఛాతీమీద నుంచి తప్పుకొంది. జాకెట్ లోపలి 'బ్రా' నుంచి గుండెలు ఆహ్వానం పలుకుతున్నట్లున్నాయి... చీర కుచ్చెళ్ళుకూడా నిలవలేక పోతున్నాయి...

హార్లిక్సు కలిపి తీసుకువచ్చిన తరువాత ఆమెనుసమీపించగానే ఆ దృశ్యం శివకుమార్‌లో ఉద్రేకం ఆవేశాన్ని పెంచాయి. కాని వివేకం వాటిని జయించింది.

రాజేశ్వరి ముఖంలో ప్రశాంతత, నిర్మలత్వం ప్రతిబింబిస్తున్నాయి.

శివకుమార్ ఆమెను లేపాడు, హార్లిక్సు తాగేందుకు... కొద్ది నిముషాల తరువాత రాజేశ్వరి లేచింది, కప్పు అతని చేతినుంచి అందుకొంది.



## తొలగిన మబ్బులు

"...మిమ్మల్ని అనవసరంగా బాధపెట్టా నేమో ?" శివకుమార్ అన్నాడు.

"...ఛ..ఛ... అదేం లేదు మీ ధర్మాన్ని నిర్వర్తించేరు... నా దురదృష్టం ..." రాజేశ్వరి చెప్పింది.

ఆ రాత్రి ఆమె ప్రశాంతంగా నిద్రపోయింది, శివకుమార్ ఆదరణలో...

*   *   *

మర్నాడు ఆఫీసుకెళ్ళగానే రాజేశ్వరి ప్రావిడెంటు ఫండుకు సంబంధించిన "సెల్" సెక్షనుకు వెళ్ళి. "ఆ ఫైలు ఇంకా ఎందుకు ఇవ్వలేదని" ప్రశ్నించింది, అక్కడి క్లార్కుని. అతను తత్తరపడ్డాడు...

"సారీ మేడం! నేనీ సీటుకు నాలుగు రోజుల క్రితమే వచ్చాను. ఒక ఫైలు వెతుకుంటే, ఈ ఫైలు బయటపడింది ... దీనికింకా 'జీవం' వుండటంతో పరిశీలించి, కేసు పరిష్కరించి, నిన్ననే సొమ్ము చెల్లించేందుకు ఏర్పాట్లు చేసి, పార్టీకి తెలియజేసాను. ఇదుగో మీ ఫైలు" అంటూ పోయిన ఫైలు తిరిగి ఇచ్చేసాడు.

పై విషయం రాత్రి నిద్రలో గుర్తుకొచ్చింది రాజేశ్వరికి అందుకే మర్నాడు ఆ 'సెల్' సెక్షనుకెళ్ళి ఫైలు గురించి అడిగింది. సుందరమూర్తి 'పెర్సనోట్' ఆ సెక్షనుకు పంపించలేదు, అక్కడికి వెళ్ళే అవకాశం లేకపోవటంతో. రాజేశ్వరి ఆఫీసుకు రాని రోజున ఆ సూపర్నెంటు ఆ ఫైలు తీసుకెళ్ళాడు.

జరిగింది చెప్తూ, ఫైలు సుందరమూర్తికి ఇచ్చివేసింది. "రెడ్‌బుక్"కు గ్రీన్ సిగ్నల్ లభించినంత సంతోషం ఆయనకు కలిగింది.

సుందరమూర్తి సలహాపైన, రాజేశ్వరి శివకుమార్‌తో చెప్పేందుకు వెళ్ళింది.

"అయితే సాయంత్రం మళ్లీ దేవీదర్శనం వుందన్నమాట!" నవ్వుతూ అన్నాడు శివకుమార్

"తప్పకుండా, దేవుడికిన్నాళ్ళకైనా దయ కలిగింది" రాజేశ్వరి చెప్పింది.

సాయంత్రం శివకుమార్ ఇంటిలో—

"మన నాలుగేళ్ళ గృహణ జీవితంలో ఏర్పడిన మబ్బులు, అపోహలు నేటితో తొలగిపోయాయి ... స్నేహితుడి మాటలు విని, నిన్ను దూరం చేసినందుకు నాకే శిక్ష విధించినా సరే!" విచారం కనబరిచాడు శివకుమార్.

"అవేంమాటలు! భార్య, భర్తని శిక్షించటమా? అదుగో ... ఆ యూ — ఫోం మంచాన్ని అడగండి ... అది ఏంచెప్తే, అలా చేయండి ... చాలు" నవ్వుతూ చెప్పింది రాజేశ్వరి.

రాజేశ్వరి కోరిక అతనికి అర్థం అయింది.

సుందరమూర్తికి అంతా తెలుసు. సుదర్శనశర్మ, ఆయన స్నేహితులు, రాజేశ్వరి ఉద్యోగంలో చేరేక, పరోక్షంగా కూతురి యోగక్షేమాలు స్నేహితుడి ద్వారా తెలుసుకుంటూనే వున్నాడా కన్నతండ్రి ... ఇప్పుడు రాజేశ్వరి చెల్లెలు, ఆయన కోడలవబోతోంది.

శివకుమార్ సలహాపైన, రాజేశ్వరి ఉద్యోగానికి రాజీనామా ఇచ్చింది.

ది
న
ఆంధ్రపత్రికలో
త్రి
క

* నారీ దృక్పథం
* డాక్టరు కబుర్లు
* గ్రంథ సమీక్షలు
* రామాయణం
* శ్రీకృష్ణ భాగవతం

చదవండి!



పెండ్లి ముందు, తర్వాత!
వ్యక్తిగత్త గుప్తరోగములకు, శాస్త్రీయమైన చికిత్స, జీవితంలో ఆరోగ్యమునకు, యవ్వనమునకు ఉత్తమ చికిత్స చేయబడును.
భారత ప్రఖ్యాత సెక్స్ స్పెషలిస్టు
Dr. RAI (GOVT.REGD)
ఉ॥ 8-00 TO 1-00 వరకు సా॥ 4-00 TO 9-30 వరకు
* ఆదివారం సెలవు లేదు.
రాయ్ మెడికల్ హాల్
ESTD (1950)
మనోహర్ టాకీస్ వద్ద
సెయింట్ మేరీస్ రోడ్
సికింద్రాబాద్-3
PHONE: 76795

స్వాతి లేని ఇళ్లు
పూజ లేని గుళ్లు
స్వాతి వున్న ఇళ్లు
సరస్వతికి పుట్టిళ్లు